# వాషింగ్టన్ తెలుగు సమితి

## WASHINGTON TELUGU SAMITHI (WATS)

# తెలుగు వాణి

## శ్రీ విళంబి నామ సంవత్సర

# ఉగాది

## సంచిక-2018





Wish you all a very happy Ugadi !!
Ruchi
Indian Restaurant
Bellevue | Bothell
(425) 746-2144
(425) 415-1091
Discover the true taste of India
We Offer Lunch Buffet, Takeout & Catering Services
yelp
www.ruchiindianrestaurant.com
Now serving at our...
BELLEVUE branch only
Specially crafted
Veg. & Non.veg Thalis
During regular
Lunch & Dinner hours
1360, 156th Ave NE, Bellevue, WA 98007 | Ph: (425) 746-2144
BOTHELL branch only
All-you-can-eat South Indian
Breakfast Buffet
Saturdays & Sundays
8:30 AM—10:30 AM
17917 Bothell Everette Hwy, Bothell, WA 98012 | Ph: (425) - 425-1091



## వినాయక ప్రార్థన

శ్లో॥ శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదంతం భక్తానాం ఏకదంతం ఉపాస్మహే

**భావం :** శ్వేత వస్త్రధారీ, చంద్రకాంతితో శోభిల్లువాడు, నాలుగు భుజములు గలవాడు, ప్రశాంత వదనంతో రంజిల్లువాడు, అగు గణపతి దేవుణి, సర్వ విఘ్నములు తొలుగుటకై ధ్యానించుచున్నాము.

## ఉగాది ప్రాశస్త్యం

విళంబి సంజ్ఞం మనసా సవితారం స్మర్మ్యహం ।
చాపబాణధరం దోర్భ్యాంతురజ్ఞవర వాహనమ్ ॥

## ఉగాది ప్రసాద శ్లోకం

శతాయుర్వజ్రదేహాయ సర్వసంపత్కరాయ చ ।
సర్వారిష్టవినాశాయ నింబకదళభక్షణం ॥

# ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| ముందు మాట | - | 3 |
| సందేశము | - | 4 |
| కార్యవర్గ సభ్యుల ఉగాది శుభాకాంక్షలు | - | 5 |
| యుగాది - ఉగాది | - | 7 |
| పద వినోదం | - | 11 |
| తెలుగు బడి చిన్నారులు | - | 12 |
| తెలుగు బడి | - | 15 |
| సియాటిల్ చిన్నారుల ప్రతిభ | - | 16 |
| పద వినోదం | - | 18 |
| విలువైన వస్తువు | - | 19 |
| వంటకాలు | - | 20 |
| సువర్ణముఖి కథ | - | 21 |
| మన చిన్నప్పటి కథ | - | 22 |
| వాట్స్ సంబరాలు | - | 23 |
| వాట్స్ కార్యక్రమాలు | - | 25 |
| నీతి కథ | - | 27 |
| రాశి ఫలాలు | - | 28 |

# ముందుమాట

**ప్రియమైన తెలుగు బంధువులకు,**



అందరికీ విళంబి నామ సంవత్సర శుభాకాంక్షలు. ఈ సంవత్సరం మీ అందరికీ సుఖ సంతోషాలతో పాటుగా, ఆయురారోగ్యాలు కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తెలుగు బడి కార్యకర్తగా ఆరు సంవత్సరాలుగా, వాట్స్ బోర్డు సభ్యురాలిగా నాలుగేళ్ళుగా సేవ చేసే అవకాశం కల్పించిన వాట్స్ సంస్థకి, ఈ నా ప్రయాణంలో నాకు ఎంతగానో సహకరించిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. వాట్స్ సంస్థ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా కమ్యూటీ మన మాతృభాషని రేపటి తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన తెలుగు బడి ద్వారా ఎంతోమంది పిల్లలకు తెలుగు వ్రాయటం, చదవటం నేర్పించగలుగుతుంది. అలాగే కష్టాల్లో ఉన్నవారికి మేమున్నామంటూ ఎన్నో సందర్భాల్లో సాయం చేయటం జరుగుతుంది. ఈ రోజు వాట్స్ అనే సంస్థ ఇంత మహావృక్షం లాగా వ్యాప్తి చెందటానికి కారణమైన సభ్యులకు, మాజీ కార్యవర్గ సభ్యులకు, కార్యకర్తలకు, స్పాన్సర్స్‌కు అందరికీ శతకోటి వందనాలు. ఈ సంవత్సరం వాట్స్ అధ్యక్షురాలిగా నేను చేయాలనుకున్న వాటన్నిటికీ మీ సహకారం ఉంటుందని ఆశిస్తున్నాను. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా కొన్ని స్వచ్ఛంద సంస్థలకు విరాళాల సేకరణ చేపట్టాలనే ఉద్దేశ్యంతో సంక్రాంతి పండుగ సందర్భంగా పేద హరిదాసులకు, గంగిరెద్దుల మేళం వారికి ఒక ఫండ్ రైజర్ చేపట్టాము. దాని స్ఫూర్తితో ముందు ముందు మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టదలిచాము. వీటన్నిటితో పాటుగా ఆడవారికి, పిల్లలకు సహాయం చేస్తున్న యేవైనా స్వచ్ఛంద సంస్థలకి విరాళాల సేకరణలో మా వంతు సహకారం అందించదలిచాము. వేసవిలో పిల్లలకు, పెద్దలకు వివిధ క్రీడలలో పోటీలు నిర్వహించి పేద విద్యార్థుల కొరకు 'BACK TO SCHOOL BACKPACKS' అనే కార్యక్రమం ద్వారా సాయం చేయబోతున్నాము. వాలంటీర్ చేయదలచిన వారు మా కార్యవర్గ సభ్యులని సంప్రదించగలరు. అలాగే ఈ నాలుగేళ్ళ ప్రయాణంలో నన్ను ఎంతోగానో ప్రోత్సహించిన నా కుటుంబ సభ్యులకు, మిత్రులకు నా కృతజ్ఞతలు. మీ అందరి సహకారం మాకు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కసారి మీ అందరికీ 'ఉగాది' శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఇట్లు

అను గోపాలం

వాట్స్ అధ్యక్షురాలు-2018

*We make a living by what we get, but we make a life by what we give. -- Winston Churchill*

# సందేశము



ప్రియాతి ప్రియమైన వాషింగ్టన్ తెలుగు భాషా బంధువులకు ప్రప్రథమముగా 'విళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.ప్రాకృతిక సౌందర్యాన్ని పచ్చదనంతో నింపి, మోడు బారిన బీడు భూమికి కొత్తదనాన్ని తెచ్చే మన పండుగ ఉగాది.ఆమని మొదటిపాట ఉగాది, వసంతపు మొదటిరోజు ఉగాది, సర్వరుచుల సమ్మేళనం మన ఉగాది. ఇంతటి స్వచ్ఛమైన ఈ పుణ్య దినాన్ని పురస్కరించుకొని సర్వ మానవాళికి శుభం జరగాలని ఆ సర్వేశ్వరుణ్ణి సదా ప్రార్థిద్దాం. మనందరి జీవితాలు సరికొత్త పుంతలు తొక్కడానికి ఈ పండుగ నాంది పలకాలని ఆశిద్దాం.

గత పదహారు సంవత్సరాలుగా మన తెలుగు సమితి సాటి తెలుగు పరివారాన్ని, తెలుగు వారందరికి బంధుమిత్ర సపరివారంగా మార్చి తెలుగు వారందరి సామూహిక ప్రగతికి దోహదం చేస్తోందనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇంతటి బృహత్తర ప్రయత్నానికి కారణభూతులైన మీకు సదా మా కార్యవర్గం ఋణపడి ఉంటుంది. మీ అందరి సలహాలు మరియు సూచనలు స్వీకరిస్తూ, మనందరి ఈ కలయికకు మూలాలైన సంస్కృతి సంప్రదాయాలకు పట్టం కడుతూ మొదలు పెట్టిన ఎన్నో కార్యక్రమాలు విజయాలు అందుకోవటమే కాక ఎంతోమందికి స్ఫూర్తిగా నిలబడ్డాయి. మా మునపటి కార్యవర్గ సభ్యులు సహాయ సహకారములతో ఈ సంవత్సరము మేము మరిన్ని కార్యక్రమములను చేపట్టి స్వదేశములోని మన తెలుగువారికి తగు సహాయ సహకారాలు అందించాలని ఒక చిన్న ఆశయంతో కలిసి ముందుకు సాగుతున్నాము.

ఇప్పటి వరకు మాకు చేయూతనందించిన మీకు, ప్రతి విజయము వెనుక కృషి సల్పిన స్వచ్ఛంద సేవకులకు ధన్యవాదాలు తెలియపరుస్తూ- సాటి తెలుగు వారికి సహాయపడాలనే మా ఆశయ సాధనకు మద్దతు పలుకుతారని భావిస్తున్నాను. మీ ఆలోచనలను, భావాలను మాతో పంచుకుంటారని ఆశిస్తున్నాను.

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మ ఫలహేతుర్భూ: మాతే సంగోఅస్త్వకర్మణి ॥

మనం ఈ జీవితములో చేయలసిన పనుల గురించి గీతాచార్యులు ఉపదేశించిన చక్కని రెండు వాక్యములు పై శ్లోకములో చెప్పబడింది. క్లుప్తంగా 'నువ్వు కర్మలు చేయడానికి మాత్రమే. ఆ కర్మఫలాలకు అధికారివి కాదు. ప్రతిఫలాపేక్షతో ఎట్టి పరిస్థితుల్లో కర్మలు చేయకు. అలాగని చేయడం మానకు' అని అర్థం.

మీ అందరికి సహాయ సహకారములతో మనందరి ఈ సంస్థ ప్రతి సంవత్సరం మరింత మందికి ఉపయోగపడాలని, మరిన్ని మంచి పనులు మీతో పంచుకోవాలని, అందుకు కావాల్సిన శక్తి సామర్థ్యాలు సమకూరాలనే సంకల్పానికి మీ ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని కోరుకుంటూ...

సర్వే జనా సుఖినోభవంతు

రామ్ పాలూరి
వాట్స్ ఉపాధ్యక్షులు-2018

## షకీల్ బాషా పొగాకు - వాట్స్ కార్యదర్శి-2018



వాషింగ్టన్ రాష్ట్రములోని తెలుగు సంస్థ అయిన వాట్స్ కార్యవర్గంలో సభ్యుడైన నేను మన తెలుగు సభ్యులందరికీ 'ఉగాది' శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కమ్యూనిటీ సేవ చేయాలని నా అభిరుచి. ఈ అభిరుచితో నేను వివిధ స్వచ్ఛంద సంస్థలలో నేను కార్యకర్తగా నా సేవలో అందిస్తూ... వాషింగ్టన్ తెలుగు సమితిలో ముఖ్య కార్యకర్తగా నా సేవలు అందిస్తూ... గత మూడు సంవత్సరములుగా బోర్డు సభ్యుడుగా మన తెలుగు సభ్యులందరికీ నా సేవలు అందిస్తూ... ఈ సంవత్సరము నాకు 'వాట్స్' కార్యదర్శిగా అవకాశాన్ని ఇచ్చిన తెలుగు వారందరికీ మరలా ఒకసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## అబ్బూరి శ్రీనివాస్ - వాట్స్ సాంస్కృతిక కార్యదర్శి-2018



ఉగాది అంటె యుగ–ఆది, ఆ బ్రహ్మ సృష్టికి పునాది. సంస్కృతి, సంప్రదాయలతో ఈ విదేశాన్ని స్వదేశములా భావింప చేసె నా ప్రయత్నములో 'సాంస్కృతిక కార్యదర్శి' గా నా కర్తవ్య నిర్వహణకు ఆయనే నా మార్గదర్శి.

వలస వచ్చిన సంస్కృతిని అక్కున చేర్చుకున్న మన వాషింగ్టన్ తెలుగు సమితి చాటుకుంది తన ఉన్నతి. అందుకుంటోంది. అద్భుత ప్రగతి. అందరినీ 'అబ్బుర' పరిచేలా, ఆహా అనిపించే సరిక్రొత్త సందడికి 'శ్రీ' కారం చుడుతూ.

లక్ష్మీ 'నివాసం' లాంటి విడిదిలోన విందులు, వినోదాలతో విన్నూత్నంగా

'విళంబి' నామ సంవత్సరానికి, స్వాగతం పలకటానికి అందరిని ఆహ్వానిస్తూ...

## జయపాల్ దొడ్డ - వాట్స్ కోశాధికారి-2018



మొదటిగా అందరికి నా హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు. సప్త సముద్రాలు దాటి వచ్చిన, మన తెలుగుభాష మీద మక్కువతో మనమందరము కలిసి, భావితరాలవారికి మన సంస్కృతిని తెలపటానికి, చూపించడానికి వాషింగ్టన్ తెలుగు సమితి వేదికగా గత కొన్ని సంవత్సరములుగా కృషి చేస్తూ వస్తుంది. నేను నా వంతుగా గత కొన్ని సంవత్సరములుగా వాషింగ్టన్ తెలుగు సమితిలో సభ్యునిగా వివిధ వేదికలలో సేవా కార్యకర్తగా చేస్తు, 2018 బోర్డులో కోశాధికారిగా చేరి, సభ్యులకు సేవ చేయుటకు, చేర్పించుటకు, గణాంకాలు (జమలు, ఖర్చులు) మరియు సమితి ఖజనా బాధ్యతలు నిర్వహిస్తూ తరిస్తున్నాను.

## జ్యోతి ప్రకాష్ వెంట్రాప్రగడ - వాట్స్ సాహిత్య కార్యదర్శి-2018



విళంబి నామ సంవత్సరం విజయ పరంపర ఆరంభం
తెలుగు వెలుగుల ఓంకారం నా 'సాహిత్యానికి' శ్రీకారం.
బంధుమిత్రుల సహకారం నా 'కార్యదర్శి' ప్రయాణానికి ప్రాకారం
అమెరికా అయినా, అన్నవరం అయినా, సియాటిలైన సరిపురమైన చెంత నుండంగా చైత్రం,
మనసుని పలకరించే నేస్తం మన 'వాట్స్' స్నేహ హస్తం.
సాహసం చేస్తున్నా నా 'సాహిత్యం'తో వాషింగ్టన్ తెలుగు సమితి సన్నిహితంలో
అందరి సహకారంతో 'జ్యోతి' లా 'ప్రకాశి'ల్లాలని.
ఈ విళంబి ఉగాదికి, వన్నె తరగని వాషింగ్టన్ తెలుగు సమితి కోరుకుంటోంది మీ ఉన్నతి.

## ప్రసాద్ రెడ్డి కామిడి - వాట్స్ వెబ్ మాస్టర్-2018



అంతర్జాలపు గురువుగా తెలుగు బంధువులందరికి విశేషములనందింపగా,
సాంకేతిక జ్ఞానముతో సమితి కార్యకలాపాలను బంధువులకు అలవోకగా చేర్చగ,
అంతర్జాలపు చిరునామపై సమితి మది ఆవిష్కరింపగ,
సమితి కార్యక్రమాలను ముఖ పుస్తకముగా ప్రచురింపగా...



# యుగాది – ఉగాది

ఉగాది, మన తెలుగు ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకునే ముఖ్యమైన అచ్చతెలుగు పండుగ. కారణం ఏమంటే, ఈ ఉగాది పండుగ నాటి నుంచే మనకి కొత్త సంవత్సరం మొదలు కావడం. ఈ ఉగాది పండుగ గురించి కొత్తగా పరిచయం చెయ్యనవసరం లేకపోయినా, పండుగ పుట్టు పూర్వోత్తరాలు, ఈ పండుగని ఎందుకు, ఎలా జరుపుకుంటారు? అందులోని సాంప్రదాయ విలువల్ని తెలుకోవాలనుకునేవారి కోసం ఈ ప్రయత్నం.

ఉగాదినే యుగాది అని కూడా అంటారు. ఈ యుగాది అనే పదంలో రెండు పదాలు కలిసి ఉన్నాయి. ఒకటి 'యుగం' రెండవది 'ఆది'. యుగం అనే పదానికి అర్ధంగా సంవత్సరము అని, ఆది అనే పదానికి మొదలు అని అర్థాలున్నాయి. కాబట్టి సంవత్సరం తొట్టతొలి రోజునే జరుపుకుంటున్నాము కాబట్టి ఈ పండుగని యుగాది లేక ఉగాది అని మన తెలుగు ప్రజలు పిలుస్తారు.

ఉగాది ప్రాముఖ్యం ఏమంటే... మత్స్యావతారం ధరించిన విష్ణువు సోమకుడు అనే రాక్షసుడ్ని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకి అప్పగించిన సందర్భంగా ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణ ప్రతీతి. చైత్రశుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని చైత్రమాస, శుక్లపక్షంలోని మొదటి రోజున సూర్యోదయ వేళ నిర్మించడం ప్రారంభించాడని పురాణాలు చెప్తున్నాయి. అంటే కాల గణనాన్ని గ్రహ, నక్షత్ర, ఋతు, మాస, సంవత్సరాధిపతులను బ్రహ్మదేవుడు ఈ రోజే నియమించాడని పెద్దల బావన అయ్యి ఉండొచ్చు.అంతేకాదు, వసంతఋతువు కూడా ఇప్పుడే మొదలవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందిగా ఉగాది పండుగని జరుపుకుంటారు. అంతేకాక, శాలివాహనుడు ఈ రోజునే పట్టాభిషిక్తుడైన సందర్భంగా శాలివాహన శకం కూడా ఈ రోజే ప్రారంభమైందని మరోగాథ. అలాగే వనవాసం పూర్తి చేసుకున్న శ్రీరాముడు సీతాదేవితో తిరిగి అయోధ్యకు చేరుకున్న రోజు కూడా ఈ రోజేనట. ద్వాపరయుగంలో శ్రీ కృష్ణుడు తన అవతారం చాలించిన రోజు ఇదేనట. విక్రమార్క మహారాజు ఉగాదినాడే పట్టాభిషిక్తుడయ్యాడట.ఇలా చాలా చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యం ఉంది కాబట్టే ఈ రోజు గురించి "తత్ర చైత్రశుక్ల ప్రతి పది సంవత్సరారంభః" అన్నారు.అంటే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు సంవత్సరాది ఉగాదిగా జరుపుకోవాలని నిర్ణయ సింధు అనే గ్రంథంలోను, ధర్మసింధు అనే గ్రంథంలోను చెప్పబడింది.

సాధారణంగా ఉగాది మరియు యుగాది అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయని చెప్పుకున్నాం కదా! ఉగ అనగా నక్షత్ర గమనం. అంటే సృష్టి ఆరంభమైన దినమే యుగాది. యుగము అనగా ద్వయము లేక జంట అని కూడా అర్ధం ఉంది. ఉత్తరాయణము, దక్షిణాయణము అనబడే ద్వయములు కలిసి యుగం (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది (సంవత్సరాది) యుగాది అయింది. యుగాది అనేదే కాలానుగుణంగా ఉగాదిగా పిలవబడుతోంది. మానవులు తాము జన్మించిన సంవత్సరాన్ని వారి జన్మాంతర సుకృతాలను బట్టి జీవితంలో ఒక్కసారో, రెండుసార్లో చూస్తుంటారు. అందువల్లనే జన్మించిన 60 సంవత్సరాలకు తిరిగి ఆ సంవత్సరం వచ్చినప్పుడు అది ఒక పర్వదినంగా భావించి 'షష్టిపూర్తి' చేసుకుంటూ ఉంటారు.

అందుచేత, ఈ ఉగాది పర్వదినాన మిగిలిన అన్ని పండుగ దినాల వల్లే ... అందరూ తెల్లవారుఝాము లేచి, ఇంట్లో ఆడవారు ప్రతి ఇంటిముందూ ఆవుపేడతో కల్లాపి చల్లి, రంగవల్లికలను తీర్చిదిద్ది, వసంత లక్ష్మిని స్వాగతిస్తూ, మంగళ ప్రదమైన మావిడాకుల తోరణాలను ఇంటి గుమ్మాలకు అలంకరించుకుని (ఈ మామిడి తోరణాలకు సంబంధించి. శివుని పుత్రులైన గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరులకు మామిడి కాయలన్నా, మామిడి ఆకులన్నా చాలా ప్రీతి. కాబట్టి ఈ ఉగాది రోజు అనేకాదు, మనం జరుపుకునే ప్రతి పండగకీ, పుణ్యకార్యాలకీ మనం ఈ సాంప్రదాయం పాటించాలి. అలా బ్రహ్మీకాలంల వారిద్దరూ భూమి మీదకు విహారానికి వచ్చి ఏ ఇంటిముందు పచ్చటి మామిడి తోరణాలు కట్టబడి ఉంటాయో ఆ ఇంట్లో వారికి సమస్త భోగభాగ్యాలను, సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తారని పురాణ ప్రమాణం) నువ్వుల నూనెతో తలంటుకుని స్నానం చేసి, కొత్తబట్టలు ధరించి, దైవ ప్రార్థన చేసుకుని, షడ్రుచులతో సమ్మిళితమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా దేవతలకు, పంచాగానికి నైవైద్యం పెట్టి తమ భావి జీవితాలు మృధుమధురంగా సాగాలని కోరుకుంటూ ఉగాది పచ్చడిని స్వీకరిస్తారు. ఆ తర్వాతే మరేదన్నా తింటారు. మిగతా కార్యక్రమాలన్నీ అన్ని పండగలకూ ఒకటే అయినా, ఈ ఉగాది పచ్చడే... ఉగాది పండుగ ప్రత్యేకత.

ఈ ఉగాది పచ్చడిని తగుమాత్రంగా తీసుకోవాలని చెప్పడంలో పెద్దల ఉద్దేశ్యం - ఈ ఉగాది పచ్చడిలో తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు ఈ ఆరు రుచుల సమ్మేళనం కోసం ఉపయోగించే ఆయా పదార్థాల కారణంగా ఎన్నో ఆరోగ్య రహస్యాలు ఇమిడి ఉండడమే. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సూక్ష్మ సందేశాన్ని ఈ ఉగాది పచ్చడి స్వీకరించే ప్రక్రియద్వారా తెలుసుకోవచ్చు ఈ పచ్చడి కోసం - చెఱకు, అరటిపళ్ళు, మాడిమిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం ఇలా ఈ వసంత కాలం ఆరంభంలో దొరికే సహజ సిద్ధమైన, ప్రకృతి సిద్ధమైన ఆహార పదార్థాలను ఎంచుకున్నారు. ఈ మిశ్రమం ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. అంటే వాత, పిత్త, కఫం అనే త్రిదోషాలు ప్రకోపించకుండా ఈ ఉగాది పచ్చడి కాపాడుతుంది. ఈ పచ్చడిలో వాడే ప్రతి పదార్థానికి ఔషధ గుణాలున్నాయి. కొత్తబెల్లం ఆకలిని పెంచితే, చింతపండు జీర్ణశక్తిని బాగుచేస్తుంది. ఇక వేప పువ్వుల్లో, వేప ఆకుల్లో వేప బెరడులో ఉన్న ఔషధ గుణాలన్నీ ఉన్నాయి. వేసవిలో వచ్చే ఎన్నో రుగ్మతలకు ఈ ఉగాది పచ్చడి చక్కటి మందు. "ఆనంద సాగరం" అనే వైద్య శాస్త్ర గ్రంథంలో వసంత ఋతువులో కోకిల స్వరం వింటే చాలు మన శరీరంలోని కొన్ని రుగ్మతలు పోతాయని తెలియజేశారు. "సుశృత" అనే వైద్య గ్రంథంలో వసంతఋతువులో వేప పువ్వు తగినంత మోతాదులో తీసుకోవడం వల్ల క్షయ వ్యాధిని అరికట్టవచ్చని చెప్పబడింది. 'శతాయుష్యం వజ్రదేహం దదత్యర్థం సుఖానిచ, సర్వారిష్ట వినాశంచ నిబక కుసుమ భక్షణం' అంటే, వేప, బెల్లం కలిపి తినడం వల్ల శరీరం వజ్రంలా ధృఢంగా తయారవుతుంది. సమస్త సంపదలూ సమకూరతాయి. సర్వారిష్టాలు తొలగిపోతాయి. మానవ శరీరంలో వచ్చే అనేక ఉష్ణ సంబంధమైన ఇబ్బందులను ఎదుర్కొనడానికి వేప, బెల్లం కలిపి తీసుకుంటే,అది రామబాణంలా ప్రభావం చూపుతుందని అని పెద్దలు అంటారు.అంటే వైద్యశాస్త్రపరంగా దీనికి ఉన్న ప్రాముఖ్యత మనం గుర్తించాలి.

ఈ ఉగాది పచ్చడిని మన శాస్త్రాలలో "నింబ కుసుమ భక్ష్యం" మరియు "అశోక కళికా ప్రాశనం" అని వ్యవహరించేవారు. వాతావరణంలో ఋతు మార్పు కారణంగా వచ్చే వాత, కఫ, పిత్త దోషాలను హరించే దివ్యౌషధం గా వైద్య పరంగా పరిగణిస్తారు. అందుకే తరచూ ఇలాంటి షడ్రుచుల మిశ్రమ ఆహారాన్ని తీసుకుంటే అది వ్యాధి నిరోధక శక్తిని ప్రసాదిస్తుందని ముఖ్యంగా చిన్న పిల్లలకు ఇది ఎంతో ఆరోగ్య కారకమని మన సాంప్రదాయ వైద్యులు చెప్తుంటారు. కానీ ముఖ్యమైన మరో విషయం ఏమంటే.. శాస్త్ర ప్రకారం ఈ ఉగాది పచ్చడిని కేవలం ఉగాది రోజు మాత్రమే తింటే లాభం లేదనీ, ఉగాది నుంచి తొమ్మిది రోజులపాటు, అంటే.. శ్రీరామ నవమి వరకూ కొద్ది మోతాదు లో తీసుకుంటే సత్వర ఫలితాలుంటాయని శాస్త్రకారులు చెప్తారు. కానీ ఈ ఉగాది పచ్చడిని ఒక రోజు తినటానికే నానాతంటాలు పడుతుంటారు అందరూ. బహుశా దీనికి కారణం ఈ ఉగాది పచ్చడిమీద ఈ సీజన్‌లో వచ్చే ఛలోక్తులు కూడా కారణం కావచ్చునేమో! అలాగే ఈ ఉగాది పచ్చడిని రోజూ మన ఆహారంలో తీసుకునే పచ్చడిలా కాకుండా, ప్రసాదాన్ని ప్రసాదంలా స్వీకరిస్తే ఆరోగ్యానికి మంచిది. అతి సర్వత్ర వర్జయేత్ అనే విషయం మనందరికీ తెలిసిన విషయమే.'త్వామష్ట శోక నరాభీష్ట మధుమాస సముద్భవ నిబామి శోక సంతప్తాం మమ సౌఖ్యం సదా కురు' అనే ఈ మంత్రం చదువుతూ ఉగాది పచ్చడి సేవించాలని పురాణాలు చెప్తున్నాయి. ఇలా ఉగాది పచ్చడి తయారు చేసే ఆచారం వెనుక ... ఆహారంలో ఉండే ఔషధ గుణాన్ని గుర్తించడానికి, వృక్ష సంరక్షణ అవసరాన్ని మన భారతీయ పురాతన వైద్య శాస్త్రమైన ఆయుర్వేదాన్ని సామాన్య ప్రజానీకం చెంతకు చేర్చడమనే ఆలోచన మన పూర్వీకులు చేసి ఉంటారు.

ఉగాది రోజున భగవంతునికి నైవేద్యం పెట్టవలసిన ప్రసాదంలో ముఖ్యంగా పానకం, వడపప్పు తప్పనిసరిగా చోటు చేసుకుంటాయి. ఇదే పద్ధతిని ఈ ఒక్క ఉగాది పండగకి మాత్రమే కాకుండా మన సాంప్రదాయ పండుగల అన్నింటికీ పాటించడం మనం గమనించవచ్చు. దీని వెనుక కారణం ఏమంటే.. ఉగాదితో వేసవికాలం ఆరంభం అవుతుంది కనుక,ఆ వేడిని తట్టుకోవడానికి పానకం లాంటి ద్రవాహారం తీసుకోవలసిన అవసరం ఇది గుర్తుచేస్తుంది. అలాగే వడపప్పు కూడా! వడపప్పులో ఉపయోగించే పెసరపప్పు వలన శరీరానికి చలువచేస్తుంది. నిజానికి ఇలాంటి ప్రసాదాన్ని ఇలాంటి పండగ సందర్భంలోనే కాక, ఈ ఋతువు మొత్తం తీసుకోవాలన్న ఆలోచన ఈ సాంప్రదాయం వెనుక దాగుందని చెప్పుకోవచ్చు. ఉగాదికి కొంతమంది విసనకర్రలను, చెప్పులను, గొడుగులను పంచే సంప్రదాయం పాటిస్తుంటారు. ఈ వేసవికాలంలో వేడికి, వడగాలులకు తట్టుకోలేక, బహుశా ఇలా విసనకర్రలను పంచే ఆచారం పుట్టి ఉండవచ్చు. ప్రస్తుత కాలంలో ప్రతి ఇంట్లోను, ఫాన్లు, ఏసీలు, కూలర్‌లు ఇలాంటివి ఉంటున్నా, కరెంట్‌తో అవసరంలేని, ప్రకృతి వనరుతో తయారుచేసిన విసనకర్ర ప్రాముఖ్యతను ఈ సమయంలో ఎంత చెప్పినా తక్కువే.

ఈ ఉగాది పండుగ మరో విశేషం ఏమంటే... ఈరోజున ప్రత్యేకంగా పంచాంగ శ్రవణం జరుగుతుంది. పంచాంగము అంటే... తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములనే ఐదు అంగముల గురించి వివరించే సాధనమే పంచాంగం. సాధారణంగా సాయం సమయంలో ఊరి జనాలు ఒక చోట చేరి ఆ ఊరి సిద్ధాంతి లేదా పండితుడు చెప్పే పంచాంగ వివరాలు, ఆ సంవత్సరంలో వారి వారి రాశి ఫలితాలు తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటారు. పండితుడు ఆయా పంచాంగముల ఆధారంగా దేశ, రాష్ట్ర, ప్రముఖ వ్యక్తుల శుభాశుభ సూచనలు, స్థితి గతులను వివరించడం ఈ 'పంచాంగ శ్రవణం' అనే ప్రక్రియలో భాగంగా జరుగుతుంది. ఈ పంచాంగ శ్రవణం ముఖ్యోద్దేశ్యం ఏమంటే... రాబోయే కాలంలో వచ్చే మంచి చెడులను సమభావంతో స్వీకరించాలనీ, మంచిని ఆత్మ విశ్వాసం పెంచుకోవడానికి, చెడును ముందుగానే ఊహించి, సన్మార్గంలో నడవడానికి ప్రయత్నం చేయాలనే ముందు చూపు.

పంచాంగంలోని తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాల ఫలితాన్ని తెలుసుకోవడం ద్వారా గంగా స్నానం చేసిన పుణ్యాన్ని పొందవచ్చునని పెద్దల మాట. ఈ పంచాంగంలో ప్రధానంగా ఆ సంవత్సర శుభాశుభాలు, ఈ ఏడాది పంటలు ఎలా పండబోతున్నాయి? వర్షాలు ఎలా ఉండబోతున్నాయి? ఏరువాక ఎలా సాగాలి? ఏ ఏ గ్రహాలు అనుకూలంగా ఉన్నాయి? ఏ ఏ గ్రహాలు వ్యతిరేకంగా ఉన్నాయి? ఏ గ్రహాలు మిశ్రమ ఫలితాలనిస్తున్నాయి? వాటికి పరిష్కార మార్గాలేమిటి అనే విషయాలు అంచనా వేసి వివరిస్తారు. ఇలా ఈ ఉగాది పండుగరోజు ఎన్నో విశేషాలు, మరెన్నో పిండివంటలు!

చివరగా.. మానవ జీవితంలోని అన్ని స్థాయిల్లోని వ్యక్తులు వారివారి అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాల ద్వారా వారి భవిష్యత్ జీవితంలో కలిగే అనుభవాలను, నిర్ణయాలను సమయానుకూలంగా మలుచుకోగలిగితే కష్టాలకు, నష్టాలకు ఆస్కారమే ఉండదనీ, ఇంకా క్లుప్తంగా చెప్పాలంటే 'ముందు చూపుతో' వ్యవహరించమని మనం ఈ ఉగాది పండగ ద్వారా తెలుసుకోవాల్సిన విషయం. ఇదే ముందుచూపుతో మనం ప్రకృతి గురించి కూడా ఆలోచించాలి. ఇప్పటికే పట్టణీకరణ, గ్లోబల్ వార్మింగ్ లాంటి ప్రమాదాల పుణ్యమా అని ప్రకృతిలోని సమతౌల్యత దెబ్బతింటోంది. చాలా వరకూ పచ్చని చెట్లు నరికి వేయబడడమో లేక పోషణ లేక అవి ఎండిపోవడమో జరుగుతున్నాయి.

అదే తీరుగా మామిడి చెట్లను, వేప చెట్లను ఇష్టం వచ్చినట్లుగా నరికేస్తున్నారు. దాంతో మామిడి పూతకోసం, వేపచిగుళ్ళకోసం వచ్చే కోయిలలు కనిపించడంలేదు. వాటి మధురగానం వినిపించడంలేదు. పాశ్చాత్యదేశాల్లో చాలా చోట్ల ఇలాంటి అనేక రకాలైన వృక్షాల విలువ తెలియక, పెంచకోవడానికి స్థలం చాలక ఇబ్బంది పడే పరిస్థితుల్లో... మనం వాటి విలువ తెలినా కూడా నిర్లక్ష్యంతో ఎంతో ఉపయోగాలున్న ఇలాంటి వృక్ష జాతులను నాశనం చేసుకుంటున్నాం. అంటే మనం కూర్చున్న కొమ్మనే నరుక్కునే పరిస్థితుల్లో ఉన్నాం అని అర్థం. మరో విషయాన్ని గమనించారా! మనం ఈ ఉగాదికి వాడే ప్రతి వస్తువు కూడా సహజసిద్ధమైనదే. ఇలా ప్రకృతి ప్రత్యేకతను, మన సంస్కృతి, సాంప్రదాయాలలో ప్రకృతికి మనం ఇచ్చే విలువను మనకి ప్రతి సంవత్సరం మొదటి రోజున మళ్ళీ మళ్ళీ గుర్తుచేస్తుంటుంది ఈ ఉగాది పండుగ. మనం కూడా పర్యావరణానికి హాని కలిగించని వస్తువులనే వాడుతూ మనం క్షేమంగా ఉంటూ,తరిగిపోతున్న ప్రకృతి సంపదను కాపాడుకుందాం!

ఇన్ని సందళ్ళతో వచ్చే ఈ ఉగాదికి ఈ మన **'తెలుగు వాణి'** సంచిక కూడా ప్రత్యేక సందడి కావాలనే ఈ ప్రయత్నానికి మీ శుభాశీస్సును ఆకాంక్షిస్తూ...

**'విళంబి' నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో...**

# పద వినోదం - 1

By సింగరాజు నటరాజ శర్మ

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 శా | 2 కం | బ | 3 రి | దే | 4 వి | | 5 రా |
| 6 ర | ది | | గ | | 7 వా | 8 అ | రా |
| ద | | 9 ఉ | మ | | 10 దా | పో | |
| | 11 న | త్త | | 12 తి | స్ప | హ | 13 బృ |
| 14 పాం | డు | రం | 15 గ | | దం | | హ |
| | | | 16 ది | 17 అ | | 18 అ | న్న |
| 19 శ్రీ | జ్ఞా | న | ప్ర | సూ | నాం | బ | |
| జ | | | 20 తి | య | | 21 ధ్ధం | యు |


## అడ్డం

1. కూరగాయల దేవత (6)
6. వంతెన మొదలు తెగింది (2)
7. చెల్లా చెదురైన అవారా (3)
9. వద్దు అనబడే పార్వతి (2)
10. రమ్మి పొమ్మి (2)
11. దీని నడక బహు నెమ్మది (2)
12. అటు నుంచి వచ్చిన దేవగురువు (4)
14. సీనియర్ NTR, బాలకృష్ణ వేసిన ఒక భక్తి రస సినిమా పాత్ర (4)
16. అటు నుంచి ఇది కాదు (2)
18. సోదరుడు (2)
19. శ్రీకాళహస్తి లోని అమ్మవారు (7)
20. తిరగబడ్డ ముని (2)
21. War అపక్క నుంచి (2)

## నిలువు

1. సరస్వతీ దేవి (3)
2. ఒక దినుసు పప్పు (2)
3. స _ _ _ ప ద ని (3)
4. దిగడానికి అవకాశం (5)
5. రమ్మి, రమ్మి (2)
8. అపార్థం (3)
9. North, లేఖ (3)
11. పద (2)
13. తోక తెగిన నాట్యాచార్యుడు (3)
15. ముందు వెనకలైన ప్రతి గది (4)
17. మత్సరం (3)
18. నిజం కానిది (3)
19. లక్ష్మి పుత్రిక (2)

# తెలుగు బడి చిన్నారులు



నా పేరు సాకేత్ సింగమసెట్టి. నాకు తెలుగు బడి చాలా ఇష్టం, నాకు తెలుగు పండుగలు ఇష్టం. నాకు నచ్చిన పండుగలలో మొదటిది దీపావళి. దీపావళి పండుగరోజు మేము కొత్త బట్టలు వేసుకుని లక్ష్మిపూజ చేస్తాము. మా ఇంటి లోపల మరియు బయట దీపములతో అలంకరిస్తాము. మేము దీపావళికి చాలా టపాకాయలు, కాకరపువొత్తులు వెలిగిస్తాము.

నాకు ఇష్టమైన రెండవ పండుగ ఉగాది. ఉగాది పండుగ అంటె తెలుగు నూతన సంవత్సరము. మేము ఉగాది రోజు కొత్త బట్టలు వేసుకుని, ఉగాది పచ్చడి తింటాము. గుడికి వెళ్ళి దేవుదుని ప్రార్ధన చేస్తాము. ఇంక ఇంట్లో పొంగల్, వడలు వంటి వంటలు చేసుకొని తింటాము.అన్ని పండుగలకి మేము ఇండియాలో వున్న మా అమ్మమ్మ, తాతయ్య మరియు నాన్నమ్మ, తాతయ్యలతో ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తాము.

– సాకేత్ సింగమశెట్టి



నా పేరు శౌర్య సింగమసెట్టి. నేను వేసవి సెలవులుకి ఇండియాకి వెళ్ళాము. ఇండియాలో మా అమ్మమ్మ, తాతయ్య, నాన్నమ్మ, తాతయ్య మరియు అత్త, మామ ఇంకా కస్సిన్స్‌తో చాలా ఆటలు ఆడాను. అక్కడ వినాయక చవితి పండుగ చాలా బాగా జరుపుకున్నాము. పెద్ద వినాయకుడి విగ్రహము పెట్టారు. వినాయక చవితి నేను ఉట్టి కొట్టాను.

నేను నెల్లూరు నుంచి హైదరాబాదుకి వెళ్ళాను,అక్కడ చాలా ప్రదేశాలు తిరిగాము, కొన్ని తెలుగు సినిమాలు చూసాను. ఇంకా మా నాన్న గారి స్నేహితుల ఇంటికి వెళ్ళి వాళ్ళ పిల్లలతో ఆడుకున్నాము. వచ్చే వేసవి సెలవులకి కూడా నేను ఇండియాకి వెళ్తాను.

– శౌర్య సింగమసెట్టి



నా పేరు శార్దుల్ సింగమసెట్టి. నాకు తెలుగు కథ రామాయణము అంటె ఇష్టం. రామయణములో రాముడు, సీత, లక్ష్మణుడు మరియు రావణాసురుడు ఉంటారు. రాముడు, సీత మరియు లక్ష్మణుడుతో అడవికి వెళ్తారు. ఒకరోజు అడవిలో రావణాసురుడు ఒక జింకని మాయచేసి సీతని అపహరించి లంకకి తీసుకొని వెళ్తాడు. అప్పుడు రాముడు, లక్ష్మణుడుతో కలిసి సీతని వెతుకుతూ వెళ్ళి హనుమంతుడి సహాయంతో లంకకి వెళ్ళి రావణాసురుడుతో యుద్ధం చేస్తాడు. ఆ యుద్దంలో రావణాసురుడుని ఓడించి సీతని తీసుకొని వెళ్తాడు. రాముడు, సీతకు లవ, కుశ అనే ఇద్దరు పిల్లలు. ఇటువంటి కొన్ని కథలు నేను తెలుగు బడిలో తెలుసుకొన్నాను.

– శార్దుల్ సింగమసెట్టి

# తెలుగు బడి చిన్నారులు

[illegible]

— నియతి వెంట్రాప్రగడ



నియతి వెంట్రాప్రగడ

Naaku telugu badi istamu, enduku ante nEnu naa mathru bhassa nErchu-ko-galugu-tunnanu. nEnu naa cousins to telugu lo maTla Da galugutunnanu. vaallu maTlaDEdi nEnu ardham kuDa chEsu ko galugutunnanu!

— Atharv Bhamidipati
Level 1, HTCC Bothell WA



అధర్వ్ భమిడిపాటి

Nenu telugu badi lo cheraka telugu movies ardam avutunnai. Ammama Nannama mattala ardam avutunnai. ipad lo quiz naku aniti Kana eestam. Class ayaka chocolate kuda naaku eestam.

By Sai Rishi




రిషి

# తెలుగు బడి చిన్నారులు



నా పేరు గీత్‌కుమార్, నేను 2017 వేసవి సెలవులలో ఇండియా వెళ్ళాను. అక్కడ మా అమ్మమ్మ, తాతయ్య వాళ్ళ దగ్గర వున్నాను. మా నాన్నమ్మ, పిన్ని, బాబాయ్, వాళ్ళ దగ్గరికి కూడా వెళ్ళాను. వైజాగ్‌లో బీచ్ కి, జూ కి వెళ్ళాము. మా చెల్లి పుట్టినరోజు మా తాతయ్య వాళ్ళ ఇంట్లో చేసాము. మేము అందరం కలిసి తిరుపతికి వెళ్ళాము. నాకు ఇండియా బాగా నచ్చింది.

– గీత్‌కుమార్



హాయ్ నమస్కారం. అందరికి ఉగాది శుభాకాంక్షలు, నేను జ్ఞాన ఆశ్రీత్ నాలుగో తరగతి చదువుతున్నాను. పోయిన సంవత్సరం నేను, అమ్మ, నాన్న, తమ్ముడు త్రినాథ్ అందరము కలిసి ఇండియాకు వెళ్ళాము. అక్కడ అమ్మమ్మ, తాతయ్య, నాన్నమ్మ, తాతయ్యను కలిసాము. అందరం కలిసి తిరుపతి వెళ్ళాము. నాకు హైదరాబాద్ అంటే ఇష్టము. అక్కడ మా పిన్ని, బాబాయ్, తమ్ముడు చెల్లి ఉంటారు. ఈ సంవత్సరం తెలుగు బడిలో చేరాను. ఇప్పుడు తెలుగు అక్షరాలు చదువగలుగుతున్నాను. చాలా ఆనందంగా ఉంది. అక్కడ మాకు పొడుపు కథలు, తెలుగు పండుగలు, మహావీరులు గురించి కూడా చెప్తున్నారు.

"తెలుగులోని తియ్యదనం, తెలుగులోని గొప్పతనం తెలుగు బడితో తెలుసుకున్నాము."

– ఆశ్రిత్, త్రినాథ్

GOLD 'N LOOKS

northwest
trophy
& awards, inc.

# తెలుగు బడి







## తెలుగు బడి గ్రాడ్యుయేషన్





# సియాటిల్ తెలుగు చిన్నారుల ప్రతిభ



Art by : Keerthana Kalla



Art by : Usha Kalla

John L. Scott
REAL ESTATE
LAKSHMI RAM & CHANDRA BHASKARA
PROFESSIONAL REALTORS



Sakhi
STYLE

INDIAN CUISINE

REDMOND 425-641-4442
BOTHELL 425-481-6900

FOODS

REDMOND 425-861-3800
BOTHELL 425-483-3000

VIDEO

REDMOND 425-881-6925

BAKERY

REDMOND 425-881-6284

CHAT & SWEETS

REDMOND 425-881-6284

mayuri

FAMILY OF BUSINESSES

THANK YOU FOR YOUR CONTINUOUS PATRONAGE TO OUR FAMILY OF BUSINESSES

MAYURI FAMILY OF BUSINESSES

www.mayuriseattle.com

1.800.874.5593

# పద వినోదం - 2

By సింగరాజు నటరాజ శర్మ

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 శ్రీ | శ్రీ | ■ | 2 ఏ | 3 ప్రి | ల్ | 4 నె | ల |
| కా | ■ | 5 ఏ | ■ | యా | ■ | ఈ | ■ |
| 6 ళ | హ | కా | ■ | ■ | 7 త | ■ | 8 కా |
| హ | ■ | 9 కి | 10 రా | త | ర్జు | నీ | యం |
| 11 స్తీ | బ | ■ | య | ■ | మా | ■ | ■ |
| శ్వ | ■ | ■ | బా | ■ | ■ | 12 సా | 13 కు |
| రు | ■ | 14 నీ | రా | జ | 15 న | ము | లు |
| 16 డు | ము | వు | లు | ■ | ల్లి | ■ | కు |

## అడ్డం

1. 20 వ శతాబ్దపు విప్లవ కవి (2)
2. నాల్గవ నెల ఏది ? (5)
6. యుద్ధాల్లో ఊదే కొమ్ము బూర తిరగబడి ఉంది (3)
9. భారవి వ్రాసిన కావ్యాల్లో ఒకటి (6)
11. పట్నం అటునుంచి (2)
12. నెపం, మిష (2)
14. హారతులు (6)
16. ప్రధమా విభక్తి అంటే? (4)

## నిలువు

1. వాయు లింగ క్షేత్రాధిపతి (8)
3. ఈనాడు పచ్చళ్ళ బ్రాండ్ (2)
4. ఆకు నరం క్రిందినుంచి (2)
5. ఒంటరి (3)
7. Translation (3)
8. శరీరం (2)
10. సంధి ప్రయత్నాలు (5)
12. కర్రలతో, కత్తులతో చేసే ప్రక్రియ (2)
13. ఎటు చూసినా ఒలికే వయ్యారం (3)
14. నేను కాదు (2)
15. మంచాల్లో, పరుపుల్లో చేరి బాధించే జీవి (2)

# విలువైన వస్తువు...

ఏమిటోనోయ్ ! అస్తమానూ పెన్ను ఎక్కడ పెట్టానో మరచిపోతూ ఉంటాను"

'ఎందుకు అలా?"

'ఏమిటో మరి ఈ మతి మరుపు ! అందుకే నేను ఎప్పుడో ఖరీదైన పెన్నులు వాడడం మానేశాను.

చీప్ పెన్ను మాత్రమే వాడుతున్నాను. అది మరిచిపోయి పారేసినా బాధ అనిపించదులే ! అయితే నా బాధ ఈ మతి మరుపు గురించే ! '

'నేను ఒక సలహా ఇవ్వనా?'

'మతిమరుపు పోతుందా?'

'చెప్పలేను ! నీ మీద ఆధారపడి ఉంటుంది!'

ఏమిటది?

'నువ్వు కొనగలిగినంత అత్యంత ఖరీదు అయిన పెన్ను కొని వాడుతూ ఉండు, అప్పుడు కూడా నువ్వు మరిచిపోతావా? నీ మరుపు పోతుందా? చుద్దాము'

'తప్పకుండా చేస్తాను'

ఆర్నెల్ల తర్వాత స్నేహితుడు ఫోన్ చేసి పెన్ను మరిచిపోతున్నావా? అని అడిగాడు.

'అబ్బే ! నువ్వు చెప్పాక 22 కేరట్ల బంగారం పెన్ను కొన్నాను. దాని విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నాను. ఈ ఆరు నెలల్లో ఒక్క రోజు కూడా నేను దానిని ఎక్కడా మర్చిపోలేదు'

'నువ్వు పెన్ను మర్చిపోకపోడానికి కారణం నువ్వు దానికి ఇచ్చిన విలువ'.

మనం దేనికి విలువ ఇస్తామో దానిపట్ల మనం జాగ్రత్తగా ఉంటాము.

వస్తువుకు విలువ ఇస్తే దాన్ని కోల్పోము

ఆరోగ్యానికి విలువ ఇస్తే ఏమి తినాలో, ఏమి తినకూడదో, ఎంత తినాలో, ఎప్పుడు తినాలో అన్నీ జాగ్రత్తగా ఉంటాము.

స్నేహానికి విలువ ఇస్తే స్నేహితుడిని గౌరవిస్తాము

డబ్బుకు విలువ ఇస్తే ఆచి తూచి ఖర్చు పెడతాము

కాలానికి విలువ ఇస్తే టైం వేస్ట్ చెయ్యము

బంధాలకు విలువ ఇస్తే వాటిని తెంచుకోము

దేనికి ఎంత విలువ ఇవ్వాలో తెలుసుకుని వ్యవహరించడం మనం నేర్చుకోవలసినది.

# క్యారెట్ పూర్ణాలు



**కావాల్సిన పదార్థాలు :** (1) మైదా - 1/2 కప్పు (2) గోధుమ పిండి - 1/2 కప్పు (3) సరిపడా నీరు

**లోపల పూర్ణంకు కావలసిన పదార్థాలు :** (1) క్యారెట్ తురుము-1 కప్పు (2) యలక్కాయ పొడి - చిటికెడు (4) పాలు-1/4 కప్పు (5) జీడిపప్పు పలుకులు-1 చెంచా (6) నెయ్యి-2 చెంచాలు (7) వేయించడానికి సరిపడా నూనె.

**తయారుచేయు విధానం :** మైదా, గోధుమ పిండి, తగినంత నీరు కలిపి పిండి కలుపుకోవాలి. మరీ జారుడుగా ఉండకూడదు. తరువాత బాణాలిలో నెయ్యి వేడి చేసి, జీడిపప్పు వేయించి ప్రక్కనపెట్టుకోవాలి. అదే నెయ్యిలో క్యారట్ తురుము వేయించి, పచ్చి వాసన పోయాక పాలు పోసి ఉడికించాలి. పాలు ఇగిరాక దాంట్లో పంచదార కానీ, బెల్లం కానీ వేసి గట్టిపడేదాకా ఇగిరించాలి. యాలకులు పొడి చల్లి చల్లారనివ్వాలి. తరువాత క్యారెట్ పూర్ణం ఉండల్లాగా చేసి, నూనె వేడి చేసి, కలిపిన పిండిలో ముంచి వేయించాలి. వేడి వేడి క్యారెట్ పూర్ణా రెడీ.

- అను గోపాలం

# బొంబాయి చట్నీ



**కావాల్సిన పదార్థాలు :** (1) శనగపిండి-1/2 కప్పు (2) నీరు-1/2 కప్పు (3) ఉప్పు-రుచికి తగ్గట్టు (4) కారం-రుచికి సరిపడా

**తాళింపు కొరకు :** (1) నూనె-1 చెంచా (2) ఆవాలు-1/4 చెంచా (3) కర్వేపాకు-4 రెబ్బలు (4) జీలకర్ర-1/4 చెంచా

**తయారుచేయు విధానం :** ముందుగా శెనగ పిండి, నీరు కలిపి జారుగ కలుపుకోవాలి. అందులో ఉప్పు కారం కలపాలి. ఇప్పుడు బాణాలిలో నూనె వేడి చేసి, తాళింపు దినుసులు వేసి అందులో ఈ శెనగపిండి మిశ్రమం పోయాలి. ఒక 2 నిముషాలు గరిటెతో కలుపుతూ వుడికించాలి. చిక్కపడగానే దింపాలి. ఇడ్లీలు, దోసెల్లోకి చాలా రుచిగా ఉంటుంది ఈ చట్నీ.

- అను గోపాలం

KELLY·RIGHT®
REAL ESTATE
RAVI CHANDRA SRIRAM

# సువర్ణముఖి కథ !

'అనుభవమైతే గానీ తత్త్వం బోధ పడదంటారు' పెద్దలు. అలాతే 'తత్త్వం బోధపడితే గానీ సత్యం కళ్ళకు కనబడదు'. అందుకే పరిస్థితులు అర్థం చేసుకోవాలంటే, దాని పూర్వాపరాలు ముందు తెలుసుకోవాలి. నిజానికి అవి పూర్వాపరాలు కాదు, పునాదులు.

భారతీయులుగా మనం వేల సంవత్సరాల నుండి భగవద్గీతని నమ్ముతాం. భగవంతుడి శక్తిని, సత్యాన్ని నమ్ముతాం. కొన్ని నమ్మకాల పునాదుల మీద జీవనరమ్యహర్మ్యాన్ని నిర్మించుకుంటాం. భారతీయుల రక్తంలో ఉంది ఈ నమ్మకాలతో కూడిన దృక్పథమే. అది చేటవంటిది. ప్రతిదానిలో చెడుని వదిలేసి మంచిని గ్రహించేటటువంటి బుద్ధి. ఇలాంటి దృక్పథాన్ని పురాణేతిహాసాలు, పండుగలు, జీవన సరళి క్షణక్షణం సమాజానికి, వ్యక్తులకి నూరిపోసేవి. కాబట్టే ఆ రోజుల్లో సర్వసంగ పరిత్యాగులు ఏం చెప్పినా ప్రజలు నమ్మేవాళ్ళు. అలాగే యోగులూ సామాజిక హితవు చెప్పే వాళ్ళు. 'సంసారమే త్యజించిన వారికి స్వార్థం ఉండదు కదా ! అందునా యోగి ! ఇతడు మన హితువు కోరి చెబుతాడు. సత్యమే చెబుతాడు. మనం తిరగని ప్రాంతాలు ఇతడు తిరిగాడు. కాబట్టి మనకంటే ఇతడికి ఎక్కువ తెలుసు' ఇది యోగులని విశ్వసించటంలో ప్రజల దృక్పథం. కాలక్రమేన నిజమైన యోగులు, సిద్ధులు, సర్వసంగ పరిత్యాగులు తగ్గిపోయారు. మంచి స్థానాన్ని చెడు ఆక్రమించింది. మనం మరచిన భారతీయ తత్త్వ చింతనని, తాత్త్విక మూలాలని, నమ్మకాల పునాదులని ఒకసారి పునఃపరిశీలించాలి, జ్ఞప్తికి తెచ్చుకోవాలి.

'చేసుకున్న కర్మ' అనుభవించక తప్పదు', 'చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవ!' అంటారు పెద్దలు.

అంటే మనమేం చేస్తే ఆ ఫలితమే పొందుతామని దాని అర్థం. మంచికి మంచి, చెడుకి చెడూ !

మనకున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో శ్రీకాళహస్తి ఒకటి. ధూర్జటి కవి పుణ్యమా అని శ్రీకాళహస్తీశ్వర శతకము, శ్రీకాళహస్తి మహాత్మ్యమూ అలా నిలిచి ఉన్నాయి. ఆ పుణ్యక్షేత్రం దగ్గర సువర్ణముఖి నది ప్రవహిస్తోంది. ఇప్పుడంటే నీళ్ళు లేక, ఇసుక పర్రలతో కన్పిస్తోంది గాని, ఒకప్పుడు నీటి గలగలలతో శ్రవణీయంగా ఉండేది.

ఆ నదికి, ఆ గుడికి సంబంధించి (విశేషం) కథ ఇది...

సర్పం, ఏనుగుల భక్తి పోరాటంతో ప్రసిద్ధమైన ఈ ఆలయ నిర్మాణం జరిగేటప్పుడు, వేలాదిగా శిల్పులూ, కూలీలు, ప్రజలు కూడా ఆ నిర్మాణ పనుల్లో పాలుపంచుకునేవారట.

సూర్యాస్తమయవేళ, పనులు ముగించి,నదిలో కాళ్ళు చేతులూ కడుగుకొని, దోసిలిలో నీళ్ళు తీస్తే,ఆ దోసిట్లో తాము ఆ రోజు పడిన శ్రమకు తగిన కూలీ, బంగారు నాణాలరూపేణా దొరికేదట. ఎవరెంత పనిచేస్తే అంతగా ! ఎక్కువ పని చేసిన వారికి ఎక్కువ నాణాలు, తక్కువ పనిచేసిన వారికి తక్కువ నాణాలు. అందుకే ఆ నదికి 'సువర్ణముఖి' అన్న పేరు వచ్చిందట. పనిచెయ్యకుండా... చేసినట్లు నటిస్తే లేదా మేస్త్రీ (పై అధికారి) కి కాక కొడితే పై అధికారి డబ్బు ఇస్తాడేమో గానీ భగవంతుడివ్వడుగా ! (పై అధికారి ఇచ్చింది కూడా వచ్చిన దారిలోనే పోవడం కద్దు. ఈ వైచిత్రి చూడగల కళ్ళుండాలి అంతే!) అంచేత ఈ పైరవీలన్నీ సువర్ణముఖి నది దగ్గర చెల్లేవి కాదన్న మాట. ఈ కథ (విశేషం) చెబుతూ పెద్దలు "ఎవరు చూసినా చూడకపోయినా మనమేం చేస్తున్నామో భగవంతుడు చూస్తాడు. ఇవ్వాల్సిందే ఇస్తాడు. తస్మాత్ జాగ్రత్త"! అని చెప్పేవారు.

కాబట్టే మనం చేసిన మంచి తరతరాలు మన పిల్లాపాపల్ని కాపాడుతుంది. చేసుకున్న చెడు భావితరాలని కూడా కట్టికుడుపుతుంది. అందుకే పాపభీతి, దైవభక్తి, పుణ్యప్రీతి ఉండాలి అనుకునేవాళ్ళు.

ఎవరు నమ్మినా నమ్మకపోయినా, ఎవరు – దీన్ని తమ జీవితాల్లోనూ, చుట్టూ అందరి జీవితాల్లోనూ పరిశీలించ గలిగినా లేకపోయినా, ఇది సత్యం.

# మన చిన్నప్పటి కథ

ఉసిరికాయంత ఊరిలో
మునక్కాయ అంత ముసలమ్మకి
బంగాలదుంప అంత బంగారము ఉంది.
బంగాళదుంప అంత బంగారాన్ని
బీరకాయ అంత బీరువాలో పెట్టి
తాటికాయంత తాళం వేస్తుంది.
అది దొండకాయ అంత దొంగోడు చూసి
తాటికాయంత తాళం పగులగొట్టి
బంగాళదుంప అంత బంగారాన్ని ఎత్తుకు పోతాడు
అప్పుడు మునక్కాయ అంత ముసలమ్మ
పొట్లకాయ అంత పోలీస్‌కి
కాకరకాయ అంత కంప్లైంట్ ఇస్తుంది
అప్పుడు పొట్లకాయ అంత పోలీస్
జీడికాయ అంత జీబు వేసుకొని
లవంగం అంత లాటి తీసుకొని
దొండకాయ అంత దొంగోడిని
జామకాయ అంత జైల్లో వేసి
మునక్కాయంత ముసలమ్మకి
బంగాళదుంప అంత బంగారాన్ని ఇస్తాడు

COUNTRY FINANCIAL®
AUTO | HOME | LIFE | BUSINESS | RETIREMENT

# వాట్స్ సంబరాలు













# వాట్స్ సంబరాలు







2gobazaar
Delivery at your door step
www.2gobazaar.com
www.facebook.com/2gobazaar
FREE DELIVERY
* Minimum 25$
SAME DAY DELIVERY
* Order before 2pm
QUALITY ITEMS
* Over 1500 products
SAME PRICES AS STORES
* On most products
2goEats
Get
Dinner along with
your grocery delivery
2gobazaar
Make grocery and food delivery extremely easy with just few clicks
(425) 279 5051
customerservice@2gobazaar.com
www.facebook.com/2gobazaar
www.2gobazaar.com
2goFresh
Get
Fresh and healthy
fruits and vegetables

# వాట్స్ కార్యక్రమాలు









# వాట్స్ కార్యక్రమాలు











# నీతి కథ



అనగనగా ఒక అడవి, ఆ అడవిలో ఒక ఏనుగు, ఒక సింహం ఉన్నాయి. అవి రెండు ఎంతో స్నేహంగా ఉండేవి. సింహం మాంసాహారి, ఏనుగు శాకాహారి.సింహం భయంకరమైనది, ఏనుగు సాత్వికమైనది. అయిన ఆ రెండింటికి మంచి స్నేహం కుదిరింది.ఆ అడవిలో జంతువు లన్ని వాటి స్నేహం గురించి కథలుగా చెప్పుకునేవి.

అదే అడవిలో ఒక నక్క వుండేది, దానిది కపట బుద్ధి, ఎవరైన ఆనందముగా కనిపిస్తె చూసి సహించ లేకపోయేది, ఏనుగు సింహం స్నేహంగా ఉండటం దానికి నచ్చలేదు.ఎలాగైన ఆ రెండింటిని విడగొట్టాలని అనుకుంది.

ఒకరోజు సింహం ఏనుగులని కలిసి, "మీ స్నేహం చూడముచ్చటగా ఉంది. నాకు మీతో స్నేహం చేయాలని ఉంది. నన్ను కూడా మీ జట్టులోకి చేర్చుకుంటారా?" అని అడిగింది. అవి 'సరే' అన్నాయి. ఆ రోజు నుండి నక్క వాటితో తిరగసాగింది.

ఒకసారి సింహానికి జబ్బు చేసింది. చాలా రోజులు వరకు ఆ జబ్బు తగ్గలేదు. ఆ రోజు సింహం ఒంటిరిగా గుహలో పడుకుని వుంది. అవకాశం కోసం ఎదురుచూస్తున్న నక్క సింహం దగ్గరకు వెళ్ళి "రాజా! ఇందాకే నేను ఒక స్వామిని కలిసి వస్తున్నాను. మీ ఆరోగ్యం కుదటపడాలంటే మీరు ఏనుగు మాంసం తినాలని స్వామి చెప్పాడు" అని చెప్పింది.

అప్పుడే సింహాన్ని చూడటానికి గుహకు వస్తున్న ఏనుగు బయటి నుండి నక్కట మాటలు విన్నది. నక్క కుతంత్రం దానికి అర్థం అయ్యింది. అది లోపలికి వస్తూనే "నక్క మిత్రుడు చెప్పింది నిజమే ! ఆ స్వామిని నేను కూడా కలిసే వస్తున్నాను. మీ జబ్బుకు ఏనుగు మెదడు మంచి ఔషదమట" అంది.

"అయితే రాజా ! ఏనుగు మెదడును ఒక జ్ఞాని అయిన నక్త రక్తంలో ముంచి తినాలని చెప్పాడు. మరి మన నక్క మిత్రుడిని మించిన జ్ఞాని ఇంకేవరైనా వున్నారా? మీ కోసం ప్రాణాన్ని ధారపోసే త్యాగగుణం మన మిత్రుడికి వుంది" అంటు ఏనుగు. నక్క చూడకుండా సింహానికి కన్ను గీటింది.

సింహానికి అంతా అర్థమయ్యింది. "అయితే ఏనుగు మిత్రమా ! ముందు నక్క చంపెయమంటవా?" అంటూ పంజా విసరబోయింది. అంతే, నక్క భయపడి అక్కడ నుండి పారిపోయింది. పారిపోతున్న నక్కను చూస్తూ... ఏనుగు సింహం హాయిగ గాలి పీల్చుకున్నాయి.

నీతి : చెడ్డవారితో స్నేహం ప్రమాదకరం

# మేషరాశి ఫలితములు



**అశ్వని 1, 2, 3, 4 పాదములు (చూ, చే,చో,లా) భరణి 1, 2, 3, 4 పాదములు (లీ, లూ, లే, లో), కృత్తిక 1వ పాదము (అ), (ఆదాయం-2, ఖర్చు-14, పూజ్యత-5, అవమానం-7)**

## మేషరాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : అశ్వని నక్షత్ర జాతకులు వైఢూర్యమునూ భరణి నక్షత్ర జాతకులు వజ్రమునూ, కృత్తిక నక్షత్ర జాతకులు కెంపునూ ధరించి తీరాలి. ఈ రాశి వారికి2-3-8-9-11 అదృష్ట సంఖ్యలు. ఆది, మంగళ, బుధ, శనివారములు శుభ మిచ్చురోజులు, స్టార్ నెంబరు. 9

నక్షత్ర ఫలము : అశ్వని వారికి ధనాదాయము ఋణవిముక్తి కార్య జయము, అధికారము, కుటుంబ సౌఖ్యములు పొందుతారు. భరణి వారికి మే, జూన్, జులై, సెప్టెంబరు, అక్టోబరు, జనవరి, ఫిబ్రవరి మాసాల్లో కోర్టు వ్యవహారములు విజయం వరిస్తాయి. సామాన్య ధన లాభాదులు పెండింగు విషయాలు పూర్తి చేసి సౌఖ్యాన్ని అనుభవిస్తారు. కృత్తిక 1వ పాదం వారికి మిశ్రమముగా సంవత్సరమంతయు శుభాన్ని పొందే అవకాశము ఉన్నవి. జులై, ఆగష్టు, అక్టోబరు, డిశంబరు, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో అదృష్టము కలసి వచ్చును. సౌఖ్యాన్ని పొందుతారు.

# వృషభరాశి ఫలితములు



**కృత్తిక 2, 3, 4 పాదములు (ఈ, ఊ, ఏ), రోహిణి 1, 2, 3, 4 పాదములు (ఓ, వా, వీ, వూ), మృగశిర 1,2 పాదములు (వే, వో) (ఆదాయం-11, ఖర్చు-5, పూజ్యత-1, అవమానం-3)**

## వృషభ రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : కృత్తిక వారు కెంపునూ, రోహిణి వారు ముత్యమును, మృగశిర వారు పగడమునూ ధరించాలి. ఈ రాశి వార్లకు 1-2-5-6-9 సంఖ్యలు గల రోజులందు ధనప్రాప్తి యోగము. సోమ,బుధ, శుక్ర, శనివారములందు ప్రయాణములు కార్యానుకూలములు. స్టార్ సంఖ్య6

నక్షత్ర ఫలము : కృత్తిక 2, 3, 4 పాదాలలో జన్మించిన వారికి ఏప్రియల్, మే, జులై, సెప్టెంబరు, అక్టోబరు, జనవరి, మార్చి నెలల్లో కార్యసిద్ధి సంతాన సౌఖ్యము, ధనరాబడి పొందుతారు. రోహిణి నక్షత్ర జాతకులకు సామాన్య ధనాదాయము వస్తుంది. ఖర్చులందు జాగ్రత్త అత్యవసరము. మృగశిర 1, 2 పాదాల వార్కి మనస్సంతోషము కుటుంబ వృద్ధి, వృత్తి వ్యాపారాలందు విశేష ధనప్రాప్తి యోగములున్నవని గ్రహించేది.

# మిధునరాశి ఫలితములు



**మృగశిర 3, 4 పాదములు (కా, కి), ఆరుద్ర 1, 2, 3, 4 పాదములు (కూ, ఖం, ఛ), పునర్వసు 1, 2, 3 పా॥ (కే, కో, హా), ఆదాయం-14, ఖర్చు-2, పూజ్యత-2, అవమానం-4**

## మిథున రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : మృగశిరా నక్షత్ర జాతకులు పదగమున్నూ, ఆరుద్ర నక్షత్ర జాతకులు గోమేధికమునూ, పునర్వసు నక్షత్ర జాతకులు పుష్యరాగమును తప్పక ధరించి తీరాలి. ఈ రాశి వారికి 1-3-6-9 శుభములిచ్చు తేదీలు. ఆది, సోమ, బుధవారము లలో ప్రయాణాలు చేస్తే పనులు విజయమును పొందును. స్టార్ నెంబర్. 5

నక్షత్రఫలము : మృగశిర 3,4 పాదాల వారికి మే, జూన్, జులై, అక్టోబరు, నవంబరు, జనవరి నెలల్లో అన్ని విధాల రాణించుతారు. ఈ నెలల్లో వ్యాపారం, వ్యవసాయం, ఉద్యోగ వృత్తులు బాగా లాభాలు పొందుతాయి. వీరు జాతి పగడమును ఉంగరములో ధరించుట మంచిది. ఆరుద్ర నక్షత్రము వారు ఏప్రియల్, జులై, నవంబరు, ఫిబ్రవరి, మార్చి నెలల్లో నూతన వ్యక్తు లతో పరిచయాలు, స్నేహాలు వృత్తి యందు ధనాదాయాలు పొందుతారు. పునర్వసు పాదాల వారికి ధనప్రాప్తి యోగం, వ్యాపార యోగం కనిపించుచున్నది.

# కర్కాటకరాశి ఫలితములు



**పునర్వసు 4వ పాదము (హి), పుష్యమి 1, 2, 3 పాదములు (హు, హే, హొ, డా), ఆశ్లేష 1, 2, 3, 4 పాదములు (డీ, డు, డే డో) , (ఆదాయం-8, ఖర్చు-2, పూజ్యత-2, అవమానం-7)**

## కర్కాటక రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : పునర్వసు నక్షత్ర జాతకులు పుష్యరాగమున్నూ, పుష్యమి నక్షత్ర జాతకులు ఇంద్రనీలమునూ, ఆశ్లేష నక్షత్ర జాతకులు పచ్చరాయియున్నూ ధరించ వలయును. ఈ రాశి వార్లకు 2-3-6-9 సంఖ్యల రోజుల్లో ధనప్రాప్తి కల్గించును. ఆది-సోమ-మంగళ-శుక్రవారములందు తలచిన పనులు కార్యసిద్ధిని ఇస్తాయి. స్టార్ నెంబర్. 2.

నక్షత్రఫలము : పునర్వసు 4వపాదం వారికి మే, జూన్, అక్టోబరు, జనవరి నెలల్లో అన్ని విధాలా ఆదాయం బాగుంటుంది. నిరుద్యోగుల బాధలు తీరుతాయి. ఉద్యోగాలు లభించకపోవచ్చు. పుష్యమి వారికి జులై, ఆగష్టు, అక్టోబరు, నవంబరు, ఫిబ్రవరి నెలల్లో పెండింగ్ వ్యవహారాలు పరిష్కారము నకు వచ్చును. వాహనసౌఖ్యము కల్గును. ఆశ్లేష వారికి జులై, ఆగష్టు, అక్టోబర్, నవంబరు నెలల్లో గృహ జీవితానందమునకు కావలసిన వస్తువులు కొనుట జరుగుతుంది. నూతన స్త్రీలతో పరిచయమౌతారు.

# సింహారాశి ఫలితములు



**మఖ 1, 2, 3, 4 పాదములు (మా, మీ, మూ, మే), పుబ్బ 1, 2, 3, 4 పాదములు (మో, టా, టీ, టు) ఉత్తర 1వ పాదము (టే) (ఆదాయం-14, ఖర్చు-2, పూజ్యత-1, అవమానం-7)**

## సింహ రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము: మఖా నక్షత్ర జాతకులు గోమేధికమునూ, పుబ్బా నక్షత్ర జాతకులు వజ్రమునూ, ఉత్తర నక్షత్ర జాతకులు కెంపు ఉంగరమునూ ధరించి తీరాలి. ఈ రాశి వారికి 1-3-6-8-9 సంఖ్యలు ప్రయాణములందు కార్యసిద్ధిని కలిగించును. ఆది, సోమ, మంగళవారములు ధనప్రాప్తిని కలిగించును. స్టార్ నెం.1.

నక్షత్రఫలము : మఖా నక్షత్రము వారికి ఏప్రియల్, నవంబరు, డిశంబరు, మార్చి నెలల్లో అన్ని విధాల సమస్యలు తీరుతాయి. ఆర్థిక పుష్టిని పొందుతారు. గౌరవ మర్యాదలు పెంపొందించుకుంటారు. పుబ్బా నక్షత్రము వారు సెప్టెంబరు, నవంబరు, డిశంబరు, ఫిబ్రవరి, మార్చి నెలలు సామాన్య ధనాదాయము పొందును. పెండింగ్ వ్యవహారములు పరిష్కారమునకు వస్తాయి. ఉత్తర 1వపాదం వారికి ఏప్రియల్, మే, సెప్టెంబరు, డిశంబరు నెలల్లో సామాన్య వ్యాపారాలు సాగుతాయి. ప్రోత్సాహ కరముగా యుండి, తీర్థయాత్రలు చేయుదురు.

# కన్యా రాశి ఫలితములు



**ఉత్తర 2, 3, 4 పాదములు (టో, పా, పి), హస్త 1, 2, 3, 4 పాదములు (పూ, షం, ణా, ఠ) చిత్త 1, 2 పాదములు (పే, పో) (ఆదాయం-14, ఖర్చు-2, పూజ్యత-6) అవమానం-6)**

## కన్యా రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : ఉత్తరా నక్షత్ర జాతకులు కెంపునూ, హస్తా నక్షత్ర జాతకులు ముత్యమునూ, చిత్తా నక్షత్ర జాతకులు పగడమునూ ఉంగరములుగా ధరించి తీరాలి. ఈ రాశి వారికి 1-3-6-8-9 సంఖ్యల యందు ప్రయాణములు చేస్తే ధనాదులు కలుగును. వ్యవహార జయములు కల్గును. ఆది-మంగళ-గురు-శుక్రవారములు తలచిన పనులు పూర్తి ధనలాభములు కలుగుతాయి. స్టార్ నెంబర్ 5.

నక్షత్రఫలము : ఉత్తర 2, 3, 4 పాదములు వారికి ఏప్రియల్, ఆగష్టు, సెప్టెంబరు, డిశంబరు, జనవరి మార్చి నెలలు అన్ని విధాల ఆర్థిక బలాన్ని పుంజు కుంటారు. ఈ నెలలో ఏదో ఒక విధంగా ధనము చేతికందుతుంది. కోర్టు వ్యవహారములు పరిష్కారమునకు వచ్చును. హస్త వారికి ఏప్రియల్, మే, ఆగష్టు, డిశంబరు, ఫిబ్రవరి మాసాల్లో పుణ్యక్షేత్ర సందర్శనము, గృహము నందు శుభసూచిక ప్రాప్తి, చిత్త 1,2 పాదాల వార్కి వృత్తి, వ్యాపార ఉద్యోగము లందు అనుకూలతలు, ప్రభుత్వ అధికారులలో స్నేహలాభాలు పొందుతారు.

## తులా రాశి ఫలితములు



**(చిత్త 3, 4 పాదములు (రా, రి), స్వాతి 1, 2, 3, 4 పాదములు (రూ, రే, రో, తా), విశాఖ 1, 2, 3 పాదములు (తీ, తూ, తే) (ఆదాయం-11, ఖర్చు-5, పూజ్యత-2, అవమానం-2)**

### తులా రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : చిత్త జాతకులు పగడము, విశాఖా నక్షత్ర జాతకులు పుష్య రాగము, స్వాతీ నక్షత్ర జాతకులు గోమేధికము పగడము ధరించాలి. ఈ రాశి వారికి 1-3-4-6-9 తేదీలు శుభాలిచ్చును. మంగళ, బుధ, శుక్రవారములు ధనయోగము వ్యవహార జయమునూ కల్గించును. స్టార్ నెం.5.

నక్షత్రఫలము: చిత్త 3,4 పాదముల వారికి జూన్, జులై, ఆగష్టు, నవంబరు, డిశంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఈ పనిచేయుటకు ఉత్సాహము లేకపోవుట యును, అవమానములు వేధించుటయు, బాధ్యతలు విడనాడుటయు, ఊహించని విధముగా ఖర్చులు చేయుట కలుగును. స్వాతి నక్షత్రము వారికి జులై, మే, సెప్టెంబరు, జనవరి నుంచి సంవత్సరాంతము వరకు కోర్టు వ్యవహారములు తీరును. కంటికి వ్యాధి రావచ్చును. ఆర్థిక పుష్టి సామాన్యము. విశాఖ 1,2,3 పాదముల యందు పుట్టిన వారికి స్త్రీలతో గొడవలు ఆకస్మిక ప్రయాణములు, వాహన సంచారములందు జాగ్రత్త వహించాలి. ఆర్థిక విషయము సామాన్యముగా ఉండును.

## వృశ్చిక రాశి ఫలితములు



**విశాఖ 4వ పాదము (తో), అనూరాధ 1, 2, 3, 4 పాదములు (నా, నీ, నూ, నే), జ్యేష్ట 1, 2, 3, 4 పాదములు (నో, యా, యీ, యు), (ఆదాయం-2, ఖర్చు-14, పూజ్యత-5, అవమానం-2)**

### వృశ్చిక రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : విశాఖ నక్షత్ర జాతకులు పుష్యరామున్నూ, అనూరాధ వారు నీలమునూ, జ్యేష్ట వారు పచ్చరాయిని ధరించి తీరాలి. ఈ రాశి వారికి 1-2-4-6-8-9 సంఖ్య లందు ప్రయాణము చేస్తే ధనాదాయములు కల్గును. బుధ-గురు-శుక్రవారములందు ప్రయాణములు చేస్తే వ్యవహార జయములు కల్గును. స్టార్ నెంబర్ 9.

నక్షత్రఫలము : విశాఖ 4వ పాదం వారికి అన్ని విధాల ఆర్థిక బలం చేకూరును. ఋణములు కొన్ని తీర్చుతారు. స్థిరాస్తులను కొంటారు. తీర్థయాత్రలు కూడా చేయునవ కాశం ఉన్నది. అనూరాధ నక్షత్ర జాతకులకు అద్భుతమైన లాభాలను, కుటుంబ కార్యము పూర్తియున్నూ చవిచూస్తారు. కోర్టు వ్యవహారములు పరిష్కరించుకుంటారు. జ్యేష్ట నక్షత్రము వారికి ఏప్రియల్, మే నెలల్లో విదేశీమిత్రులతో లావాదేవీలు చేస్తారు. కోర్టు వ్యవహారములందు కొంత ఖర్చులు చేస్తారు. ఉద్యోగాభివృద్ధి కూడా కలుగు అవకాశములున్నవి. విలువైన వస్తువులు ఖరీదు చేస్తారు.

## ధనూ రాశి ఫలితములు



**విశాఖ 4వ పాదము (తో), అనూరాధ 1, 2, 3, 4 పాదములు (నా, నీ, నూ, నే), జ్యేష్ట 1, 2, 3, 4 పాదములు (నో, యా, యీ, యు), (ఆదాయం-5, ఖర్చు-5, పూజ్యత-1, అవమానం-5)**

### ధనూ రాశి గ్రహ సంచార సారంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : విశాఖ నక్షత్ర జాతకులు పుష్యరామున్నూ, అనూరాధ వారు నీలమునూ, జ్యేష్ట వారు పచ్చరాయిని ధరించి తీరాలి. ఈ రాశి వారికి 1-2-4-6-8-9 సంఖ్య లందు ప్రయాణము చేస్తే ధనాదాయములు కల్గును. బుధ-గురు-శుక్రవారములందు ప్రయాణములు చేస్తే వ్యవహార జయములు కల్గును. స్టార్ నెంబర్ 9.

నక్షత్రఫలము : విశాఖ 4వ పాదం వారికి అన్ని విధాల ఆర్థిక బలం చేకూరును. ఋణములు కొన్ని తీర్చుతారు. స్థిరాస్తులను కొంటారు. తీర్థయాత్రలు కూడా చేయునవ కాశం ఉన్నది. అనూరాధ నక్షత్ర జాతకులకు అద్భుతమైన లాభాలను, కుటుంబ కార్యము పూర్తియున్నూ చవిచూస్తారు. కోర్టు వ్యవహారములు పరిష్కరించుకుంటారు. జ్యేష్ట నక్షత్రము వారికి ఏప్రియల్, మే నెలల్లో విదేశీమిత్రులతో లావాదేవీలు చేస్తారు. కోర్టు వ్యవహారములందు కొంత ఖర్చులు చేస్తారు. ఉద్యోగాభివృద్ధి కూడా కలుగు అవకాశములున్నవి. విలువైన వస్తువులు ఖరీదు చేస్తారు.

# మకర రాశి ఫలితములు



**ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు (భో, జా, జి), శ్రవణము 1, 2, 3, 4 పాదములు (జూ, జె, జో, ఖ) ధనిష్ఠ 1, 2 పాదములు (గా, గి), (ఆదాయం-8, ఖర్చు-14, పూజ్యత-4, అవమానం-5)**

## మకర రాశి గ్రహ సంచార సారాంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు కెంపునూ, శ్రవణా నక్షత్ర జాతకులు ముత్యమునూ, ధనిష్ఠ నక్షత్ర జాతకులు పగడము గల ఉంగములను ధరించాలి. ఈ రాశి వార్లకు 1-3-6-7-9 సంఖ్యల రోజుల్లో ప్రయాణము చేస్తే వ్యవహార జయములు కల్గును. సోమ-బుధ-గురు-శుక్రవారములందు కొత్త పనులు ప్రయాణములు చేస్తే కార్యజయమును పొందెదరు. స్టార్ సంఖ్య 8.

నక్షత్రఫలము: ఉత్తరాషాఢ 2,3,4 పాదములవారికి మే, జూన్, సెప్టెంబరు, అక్టోబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సామాన్య ఫలితములుండును. పని చేయుటకు ఉత్సాహము తగ్గును. అవమానములు పొందుదురు. వ్యసనములందు ఆశక్తి పెరుగును. వాహన ప్రమాదములు కూడా రావచ్చును. శ్రవణం వారికి పాతబాకీలు వసూలగును. అకారణ విరోధములు జనించును. కోర్టు వ్యవహార చిక్కులు, వైద్య విషయములో ధన వ్యయము, స్త్రీలలో గొడవలు, చోరభయము ఇత్యాదులు కలుగునవకాశములున్నవి. ధనిష్ఠ 1,2 పాదముల వారికి జూన్, జులై, అక్టోబరు, నవంబరు, మార్చి నెలల్లో సామాన్య పనులు పూర్తి చేస్తారు.

# కుంభ రాశి ఫలితములు



**ధనిష్ఠ 3, 4 పాదములు (గూ, గే), శతభిషం 1, 2, 3, 4 పాదములు (గో, సా, సీ, సూ), పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు (సే, సో, దా), (ఆదాయం-8, ఖర్చు-14, పూజ్యత-7, అవమానం-5)**

## కుంభ రాశి గ్రహ సంచార సారాంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : ధనిష్ఠ నక్షత్రము వాళ్ళు పగడమును, శతభిషం వాళ్ళు గోమేధికమును, పూర్వాభాద్ర జాతకులు పుష్య రాగమునూ ఉంగరముగా ధరించాలి. ఈ రాశి వారికి 3-4-5-8-9 సంఖ్యలందు ప్రయాణములు చేస్తే ధనలాభాలు కల్గును. ఆది-సోమ-గురు-శుక్ర వారములందు కొత్త పనులు ప్రారంభిస్తే ధనాదాయము వృత్తియందు అనుకూలతలు కల్గును. స్టార్ నెంబర్ 8.

నక్షత్రఫలము : ధనిష్ఠ 3, 4 పాదముల వారికి ఏప్రియల్, మే, ఆగష్టు, సెప్టెంబరు, డిశంబరు, జనవరి నెలల్లో అన్ని విధాల భాగంగా ధనాదాయము లభించును. ఈ నెలల్లో స్త్రీ మూలక సహాయము నూతన వ్యక్తులతో స్నేహలాభాలు తీర్థ యాత్రలు చేయుట జరుగును. ఋణము చేసి స్థిరాస్తులు కొనుట జరుగును. శతభిషం వారికి మే, జూన్, అక్టోబరు, జనవరి నెలల్లో అన్ని విధాల ధన వ్యయం చేస్తారు. గృహ నిర్మాణ ప్రయత్నాలు, పాతబాకీల వసూళ్ళు జరుగు తాయి. వ్యాపార వ్యవహారములందు అనుకూలంగా యుండును. పూర్వాభాద్ర 1, 2, 3 పాదముల వారికి ధనాదాయము సామాన్యము, నూతన వస్తు సేకరణ, పుణ్యక్షేత్ర సందర్శనము కలుగును.

# మీన రాశి ఫలితములు



**పూర్వాభాద్ర 4వ పాదం (దీ), ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు (దూ,ఞం,ఝ, థా), రేవతి 1, 2, 3, 4 పాదములు (దే, దో, చా, చి), (ఆదాయం-5, ఖర్చు-5, పూజ్యత-3, అవమానం-1)**

## మీన రాశి గ్రహ సంచార సారాంశము

గురువు : 18-3-2018 నుండి 10-10-2018 వరకు తులారాశి యందునూ, 11-10-2018 నుండి సంవత్సరాంతము 5-4-2019 వరకు వృశ్చికరాశి యందు సంచారము.

శని : 18-3-2018 నుండి 5-4-2019 వరకు ధనస్సురాశి యందు సంచారము

రాహువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు కటక రాశి యందునూ, తదాది సంవత్సరాంతము వరకు మిథున రాశి యందు సంచారము.

కేతువు : 18-3-2018 నుండి 6-3-2019 వరకు మకర రాశి యందునూ తదాది సంవత్సరాంతము వరకు ధను రాశి యందు సంచారము.

అదృష్టము : పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు పుష్యరాగమునూ, ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు నీలమునూ, రేవతి నక్షత్ర జాతకులు పచ్చరాయి ఉంగరములను ధరించాలి. ఈ రాశి వారికి 1-3-4-5-7-9 సంఖ్యలు గల రోజులందు ప్రయాణములు చేస్తే ధనలాభాదులు కల్గును. మంగళ, బుధ, గురు, శుక్రవారము లందు కొత్త పనులు ప్రారంభిస్తే జయముగా వుండగలవు.

నక్షత్రఫలము : పూర్వాభాద్ర 4వ పాదం వారికి ఆకస్మిక ప్రయాణములు, ప్రయాణ వస్తువులు పోగొట్టుకోవడం, ఏ పని చేయుటకు ఉత్సాహము లేకపోవుట, తక్కినవారి వలన మాటలు పొందుట కలుగును. ఉత్తరాభాద్ర వారికి తీర్థయాత్రలు చేస్తారు. మనస్సునకు స్థిమితము లేకుండా పోతుంది. బంధువర్గములో విరోధాలు జనిస్తాయి. ఆయుధములచే దెబ్బలు తగులుతాయి. రేవతి వారికి ఏ పని అయినను కొద్ది లాభంతో సుఖాన్ని పొందుతారు. ప్రయాణముల రీత్యా ధనవ్యయం పొందుతారు. అనారోగ్యము కొంత రావచ్చును.






అలా చేస్తే వంకాయి చక్కగా .. కుక్కవుతుంది.....
ఏమిరా డింభకా! ఈ నారీమణి మాలాగే మాంత్రికురాలా? వంకాయను కుక్కగా మార్చుమన్నది!




UCMAS
EDUCATION WITH A DIFFERENCE
FREE Awareness Workshop
This Spring Break, Meet
Abacus
The Brain Buddy
Keep your child engaged during spring break and let them experience the power of abacus based mental math in a free 3-day workshop. The workshop will be insightful as well as interesting for children to learn mental math in a fun way.
Week 1
4th to 6th April'18
2pm to 3pm
OR
Week 2
11th to 13th April'18
2pm to 3pm
Fun Activities with
Numbers
Flash Cards
Beads
Limited Seating on first come first serve basis
For pre registration or more information, please contact




Anamika
CLASSY & FABULOUS

**Unique & Customized Collection**
@
Anamika Designer Studio

SAREES | LEHENGAS | DRESSES

425-598-6797 | sales@anamikafashions.com | @anamikafashions



Swagath
INDIAN GROCERIES

Redmond Store
18001 NE 76th St
Redmond, WA - 98052
Ph: (425)-202-7990

Bellevue Store
14504 NE 20th St
Bellevue, WA - 98007
Ph: (425)-644-3262




Swagath
VEGETARIAN RESTAURANT

Restaurant Address
14504 NE 20th St
Bellevue, WA -98007
Ph: (425)-214-5800

Catering Specials
Ph: (425)-214-5800



**We only take 0.75% of comission. Referrals get 10% of our comission. Thank you for your referrals. Full service broker team. We negotiate better!!!**

# Suveen Vuppala

**Professional Realty Services, Inc.**

**Successfully closed/listed hundreds of homes, in the Puget Sound area for the last 12 years. One of the Top roducers of Seattle area !!!!**

## Your happiness is the measure of our success.



## Seattle : Bellevue : Redmond : Bothell

If you are looking to buy/sell a home in the Eastside or Greater Seattle area, I can help you with that.
**Residential/New construction/Rentals/Short sale/REO/Commercial specialist**
Call or email for special incentives and credits.

## Kirkland : Issaquah : Sammamish : Renton

**Suveen Vuppala** E-mail : suveenv@gmail.com Phone | 425-445-4604

**We charge 0.75% and credit everything back to buyers**